**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TEL TEL 12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట బుధవారం 16 జులై 2025 పేజీలు : 7 వెల : 2.00


## మాస్కోని కొట్టగలవా
## జెలెన్స్కీకి ట్రంప్ సూటిప్రశ్న




ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించే విషయంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ వ్యవహారంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.పుతిన్‌కు 50 రోజులు గడువు ఇచ్చారు. గడువులోగా యుద్ధానికి తెరదించకుంటే మాస్కోపై 100 శాతం ఆంక్షలు విధిస్తామని హెచ్చరించారు. ఓవల్ కార్యాలయంలో నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టేతో సమావేశమైన ట్రంప్ ఈ మేరకు ఒక ప్రకటన చేశారు. అయితే మరోవైపు ప్రైవేటుగా ఉక్రెయిన్‌తో జరిపిన సంభాషణల్లో రష్యాన్ భూభాగంపై మరింత ముందుకు చొచ్చుకెళ్లి దాడులు చేయాలని ట్రంప్ ప్రోత్సహించినట్టు కూడా తెలుస్తోంది. మాస్కోపై తన అసంతృప్తిని బాహాటంగానే వ్యక్తం చేస్తున్న ట్రంప్.. ఉక్రెయిన్‌కు ఆయుధాలు అంజేస్తామని వెల్లడించారు. ఉక్రెయిన్‌కు ఆయుధాల పంపిణీని నాటో సమన్వయం చేస్తుందన్నారు. రష్యా చర్చలకు రాకపోవడంపై ట్రంప్ అంసతృప్తి వ్యక్తం చేయడం కొత్త కూడా కాదు. ఇక అమెరికా పెద్దన్న పాత్ర నుంచి తప్పుకుంటుందని గతంలోనూ ప్రకటించారు.తాజాగా మరోసారి పుతిన్ తీరుపై ట్రంప్ తీవ్ర ఆగ్రహంతో ఉన్నాడని, జూలై 4న జెలెన్స్కీతో ఫోన్ సంభాషణ జరిపారని ఒక ప్రముఖ పత్రిక తెలిపింది. రష్యా భూభాగం లోపలకు చొచ్చుకెళ్లి లక్ష్యాలపై దాడులు జరిపేందుకు ఉక్రెయిన్‌కు సుదీర్ఘ శ్రేణి ఆయుధాలను అందజేస్తామనే ప్రతిపాదన ఈ సందర్భంగా ట్రంప్ చేశారు. 'మాస్కోను నువ్వు కొట్టగలవా? సెయింట్ పీటర్‌బర్గ్‌ను కూడా కొట్టగలవా?" అని ఫోన్ సంభాషణల్లో జెలెన్స్కీని ట్రంప్ అడిగినట్టు తెలుస్తోంది. జెలెన్స్కీ తడుముకోకుండా 'కచ్చితంగా. మీరు ఆయుధాలిస్తే మేము ఆ పని చేస్తాం' అని సమాధానమిచ్చారు. 'పుతిన్ చాలా సుతిమెత్తగా మాట్లాడతారు. సాయంత్రం అయ్యేసరికి బాంబులతో దాడులు చేస్తారు. వాళ్లు (ఉక్రెయిన్) తమ దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. మేము ఉక్రెయిన్‌కు పేట్రియాట్ ఎయిర్ డిఫెన్స్ క్షిపణులు పంపుతాం' అని ట్రంప్ అదివారం ప్రకటించారు. అయితే ఆయుధాలను వాషింగ్టన్ పంపిందా లేదా అనేది ఇంకా స్పష్టం కాలేదు. రష్యాకు కూడా బాధ తెలిసి రావాలని, చర్చలకు క్రెమ్లిన్‌ను దిగొచ్చేలా చేయాలన్నదే ట్రంప్ తాజా ఆలోచనగా చెబుతున్నారు. మాస్కో, కీవ్ మధ్య యుద్ధం నాలుగో సంవత్సరంలోకి అడుగుపెట్టినా కాల్పుల విరమణకు రష్యా నిరాకరిస్తూ వస్తోంది. కొద్ది నెలలుగా ఉక్రెయిన్‌పై రికార్డు స్థాయిలో డ్రోన్లు, క్షిపణలపై విరుచుకుపడుతోంది.

## మాతంగి స్వర్ణలత భవిష్య వాణి



బోనాల జాతర సందర్భంగా సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి ఆలయంలో సోమవారం ఉదయం రంగం నిర్వహించారు. ఈ సందర్భంగా మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. తనకు పూజలు సరిగా నిర్వహించాలని.. అలా చేయకపోతే రక్తం కక్కుకొని చస్తారని, పూజలు సరిగా నిర్వహించకపోవడం వల్లే మరణాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఏడాది తన కోరికలు చెబుతున్నానని, అయినా పండుగ సందర్భంగా ఏదో ఒక ఆటంకం కల్పిస్తూనే ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదు వారాల పాటు తనకు పూజలు చేసి, సాక పోసి ఆనందపరచాలన్నారు. తన రూపాన్నిపెట్టడానికి కూడా అడ్డు పడుతున్నారని అన్నారు.. తనను మొక్కే వాళ్లు ఉండాలని, నిందలు వేసే వాళ్లు ఉండకూడదన్నారు. తనను కొలిచే వారికి ఎప్పుడూ తోడుగా నిలబడతానని చెప్పారు. ఈ ఏడాది కూడా వర్షాలు బాగా కురుస్తాయని చెప్పారు.బలి విషయమై అధికారులతో చర్చిస్తాం: మంత్రి పొన్నం..అమ్మవారికి గతంలో నిర్వహించి, ఆ తర్వాత రద్దు చేసిన బలి విషయమై ప్రభుత్వం పరిశీలిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. మహంకాళి ఆలయంలో రంగం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తనకు రక్తం కావాలని పరోక్షంగా బలి అంశాన్ని అమ్మవారు ప్రస్తావించినందున దీనిపై దేవాదాయ శాఖ అధికారులతో చర్చిస్తామని వెల్లడించారు. అమ్మవారు కోరిన విధంగా ప్రభుత్వం తరపున అన్ని చేస్తామని, దేవాదాయ శాఖ తరపున శాస్త్రోక్తంగా జరగవలసిన పూజలన్నీ నిర్వహిస్తామని తెలిపారు. సికింద్రాబాద్ బోనాల జాతర బాగా జరిగిందని, ప్రతి ఏడాది కంటే ఈ ఏడాది ఎక్కువ సంఖ్యలో భక్తులు వచ్చారని తెలిపారు. అగ్ని ప్రమాదాల నివారణకు ప్రభుత్వం తప్పనిసరి చర్యలు చేపడుతుందని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## చేప పిల్లల ఉత్పత్తిపై జీవశాస్త్ర విద్యార్థులకు
## క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి



**–జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి...**

కరీంనగర్ చేప పిల్లల ఉత్పత్తి ప్రక్రియను, ఉత్పత్తి దశలను జీవశాస్త్రం చదివే విద్యార్థులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో మానేయ జలాశయం సమీపంలో నిర్వహిస్తున్న చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం సందర్శించారు. ఇక్కడ తల్లి చేపల నుండి పిల్లల ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. తల్లి చాప నుండి గ్రుడ్ల ఉత్పత్తి మొదలుకొని వాటిని రైతులకు అందజేసే వరకు వివిధ విధానాలు, ప్రక్రియల గురించి మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయభారతి కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీవశాస్త్రం చదువుతున్న విద్యార్థులకు చేప చేప పిల్లల ఉత్పత్తి ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు ఎవరైనా పి.ఎం.ఎం.ఎస్.ఎస్.వై పథకం ద్వారా చేపల చెరువులు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు వస్తే వారిని ప్రోత్సహించాలని ఆదేశించారు. మత్స్యశాఖ కార్యాలయంలోని సమావేశ మందిరాన్ని శిక్షణకు అనుకూలంగా తీర్చిదిద్దాలని అన్నారు. కార్యక్రమంలో మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయభారతి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నాంపల్లిలో క్రికెట్ బాల్ కోసం వెళ్లి
## గుర్తించిన అస్తిపంజరం స్థానిక పిల్లలు




హైదరాబాద్?లోని ఓ పాడుబడ్డ ఇంట్లో అస్తి పంజరం కలకలం రేపింది. ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా పదేండ్ల కింద చనిపోయిన వ్యక్తి అస్తి పంజరమని పోలీసులు గుర్తించారు. ఒంటరిగా ఉండడం, బంధువులు పట్టించుకోకపోవడంతో ఆ వ్యక్తి చనిపోయిన సంగతి చుట్టుపక్కల వారికి ఎవరికీ తెలియలేదు. నాంపల్లి మార్కెట్ ప్రాంతంలో సోమవారం కొందరు పిల్లలు క్రికెట్ ఆడుతున్నారు. వాళ్లు కొట్టిన బాల్ అక్కడి పాడుబడ్డ ఇంట్లో పడింది. వారు లోపలికి వెళ్లి చూడగా.. అస్తిపంజరం కనిపించింది. వెంటనే ఆ పిల్లలు స్థానికులకు చెప్పారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకొని, విచారణ చేపట్టారు. అది అమీర్ ఖాన్(50) అనే వ్యక్తి అస్తిపంజరమని గుర్తించారు. అతడికి పెండ్లి కాలేదని, ఒంటరిగా ఉంటున్నట్లు బంధువులు తెలిపారన్నారు. అమీర్ ఖాన్?కు తొమ్మిది మంది తోబుట్టువులు ఉన్నారని, వారంతా నగరంలోనే వివిధ ప్రాంతాల్లో ఉన్నారని పేర్కొన్నారు. అతని వద్దకు ఎవరూ రావడం లేదని, చనిపోయిన విషయం కూడా ఎవరికీ తెలియదని చెప్పారు. సంఘటన స్థలంలో ఒక సిచ్ఛాఫ్ అయిన సెల్ ఫోన్ దొరికిందని, అమీర్ ఖాన్ 2015 లో చనిపోయినట్లు నిర్ధారణకు వచ్చామని పోలీసులు వివరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## హైదరాబాద్ లో దారుణం
## కండ్లలో కారం కొట్టి కాల్చేచారు




హైదరాబాద్ మలక్‌పేట్‌లో కాల్పులు కలకలం రేపాయి. శాలివాహననగర్ పార్కులో దుండగులు కాల్పులకు తెగబడ్డారు. సీపీఐ లీడర్ చందూ రాథోడ్ పై గుర్తు తెలయని దుండగులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో చందూ రాథోడ్ అక్కడికక్కడే మృతి చెందారు. వాకింగ్ చేస్తుండగా చందూ రాథోడ్‌పై నలుగురు గుర్తు తెలియని దుండగులు కారులో వచ్చి 3 రౌండ్ల కాల్పులు జరిపారు. ముందుగా కారం పొబడి చల్లి పారిపోతుండగా కాల్పులు జరిగినట్లు సమాచారం. సీపీఐ ఎంఎల్ నేత రాజేష్‌తో చందు రాథోడ్‌కి శత్రుత్వం ఉందని మృతుని భార్య చెబుతున్నారు. ఘటనా స్థలంలో క్లూస్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. అయితే దుండగులు కారు నంబర్ కనపడకుండా.. పక్కా స్కెచ్ తో ముఖానికి ముసుగులు వేసుకొని ఈ దాడికి తెగపడ్డట్టు తెలుస్తోంది. జాగిలాలు (పోలీసు కుక్కలు) తమ ఆనవాళ్లు గుర్తు పట్టకుండా దారి పొడుగున అక్కడక్కడ కారం పొడి చల్లారు. మొత్తంగా ఈ ఘటనకు కారణం రాజకీయ కక్షలా.. లేకపోతే వ్యక్తిగత వైరం కారణామా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు. మొత్తంగా ఈ మధ్యకాలంలో ఇలాంటి సుపారి తరహా ఘటనలు అనేకం జరిగాయి. అంతేకాదు ఈయనకు సంబంధించిన ఏమైనా ఆస్తులున్నాయా.. ? కుటుంబ సభ్యులు ఎవరైనా కావాలనే ఈయన్ని లేపట్టే స్కెచ్ వేశారా అనేది తెలియాల్సి ఉంది. మొత్తంగా ఈ ఘటనతో హైదరాబాద్ మరోసారి వార్తల్లో నిలిచింది.

## ప్రముఖ సినీ నటుడు కోట శ్రీనివాసరావు మృతి పట్ల కళాకారుల సంతాపం



**వేములవాడ జూలై 15 ( మన వార్త ప్రతినిధి )** సోమవారం తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం ప్రధాన కార్యాలయం వేములవాడ నందు ప్రముఖ సినీ నటుడు కోట శ్రీనివాసరావు మృతి పట్ల కళాకారులు సంతాప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ ప్రముఖ సినీ నటుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత కోట శ్రీనివాసరావు మరణము చిత్ర పరిశ్రమకు కళాకారులకు తీరనిలోటు అన్నారు. విలక్షణమైన పాత్రల్లో నటించి ఎంతోమంది ప్రేక్షకులను మెప్పించారని గుర్తు చేశారు సుమారు నాలుగు దశాబ్దాల పాటు నాటక రంగాలకు ఆయన చేసిన కళాసేవ ఆయన పోషించిన పాత్రలు చిరస్మరణీయమన్నారు ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు జిల్లా ఉద్యమకారుల కళాకారుల అధ్యక్షులు బొజ్జ కనకయ్య వారాల దేవయ్య కళాకారుల విభాగం న్యాయ సలహాదా నేరెళ్ల తిరుమల గౌడ్ జిల్లా కళాకారుల ఉపాధ్యక్షులు బుర్రి శంకరయ్య కనపర్తి హనుమాన్ ఆడెపు చందు గుమ్మడి రాజేశం జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ చిలుముల రమేష్ ప్రెస్ మీడియా కార్యదర్శి మామిండ్ల సత్తయ్య అన్నారపు హరీష్ బోయినపల్లి మండల కళాకారులు అధ్యక్షులు మొగిలోజి లక్ష్మిరాజం సావనపల్లి లక్ష్మీరాజం తదితర కళాకారులు పాల్గొన్నారు.

## ఎస్సీ విద్యార్థినీలపై ఎత్తి చూపుతున్న నిర్లక్ష్యపు దృశ్యం



**-గోడ కూలి పక్షం రోజులైనా పట్టించుకోని అధికారులు...**
**-నాయకులు, అధికారులు కనికరించాలని విజ్ఞప్తి...**

**జహీరాబాద్, జులై 15 (మన వార్త):** దళిత సామాజిక విద్యార్థినీలపై అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఎంతటి నిర్లక్ష్యం ఉందో ఇట్టే కనపడుతుంది. వివరాల్లోకి వెళితే సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజక వర్గ కేంద్రం లో ఉన్న ప్రభుత్వ షెడ్యూల్డు కులాల బాలికల వసతి గృహాన్ని చూస్తే ప్రభుత్వ నిర్లక్ష్యం, రాజకీయ నాయకుల కపట ప్రేమ కొట్టొచ్చినట్లు కనపడుతుంది. 35 సంవత్సరాల క్రితం నిర్మించిన (హాస్టల్) వసతి గృహం పూర్తిగా శిధిలావస్థలో ఉన్నది. స్లాబు ఎప్పుడు కూలుతుందో, తమ ప్రాణాలు ఎప్పుడు పోతాయో అని, ప్రతి దినం బిక్కు బిక్కు మంటూ విద్యార్థినిలు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని చదువులు కొనసాగిస్తున్నారు. వర్షం పడితే నిలబడడానికి కూడా వీలు లేకుండా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని విద్యార్థినిలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్థిక దీన పరిస్థితుల్లో తమ కుటుంబాలు ఉన్నందున, ఇంతటి భయంకర హాస్టల్ భవనంలో ఉండక తప్పడం లేదన్న చిన్నారుల మాటలు గుండెను కదిలిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో తమ కనీస కష్టాలు పరిష్కరించే దిశలో బాధ్యతాయుత అధికారులు కనపడటం లేదని ఒకింత కన్నీరు పెట్టుకుంటున్నారు. గేటు ప్రక్కన గోడ కూలి పక్షం రోజులు గడిచినా మమత్తులు చేయించలేక పోతున్నారని, కూలిన గొడతో, ఆకతాయిల అనుమానంతో భయాందోళనలకు గురవుతున్నారు. విద్యార్థుల సంక్షేమం చూసుకునే అధికారులు కూడా, తమకు ఉన్న అధికారుల అండ, రాజకీయ నాయకులు మద్దతుతో తమను అడిగే వారు లేరని నిర్లక్ష్యం వహిస్తున్నట్లు కనపడుతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ మానవత్వంతో తమ సమస్యలు తొలగించడానికి కృషి చెయ్యాలని విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 15 (మనవార్త ప్రతినిధి )** సుజాతనగర్ సిపిఎం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం భానోత్ కుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నేడు భారతదేశ పాలకవర్గాల భావాలే ప్రజల భావాలుగా బిజెపి మత భావాలను రెచ్చగొడుతుంది. బిజెపి అతి తక్కువ మెజారిటీతో అధికారంలోకి వచ్చింది. మతోన్మాదానికి వ్యతిరేకంగా సైతాంతికంగా ఈ భారతదేశానికి దిక్సూచి ఈ దేశానికి ప్రత్యామ్నాయం భారత కమ్యూనిస్టులేనని ఆయన అన్నారు. ఆ రకంగా మతోన్మాద విధానాలకు సాంస్కృతిక సాహిత్య రంగాలలో సైతాంతికంగా ఎదుర్కోవాలని అందులో భాగంగానే ఈనెల 23 24వ తేదీలలో జరిగే రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కున్సో త్ ధర్మ, పార్టీ మండల కార్యదర్శి వీర్ల రమేష్, మండల కమిటీ సభ్యులు కాట్రాల తిరుపతిరావు, బచ్చలకూర శ్రీను, నల్లగో పుల్లయ్య, నాగ రత్నమ్మ,శ్రీలక్ష్మి, గండమల భాస్కర్, భూక్యా.శంకర్,ఉడుగుల శ్రీకాంత్, నాగ చందర్, జగన్,చింతల శీను, గోవర్ధన్, నాగరాజు, వెంకటేష్ , జ్యోద్రామ్, కోటేశ్వరరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనిల్ ను హత్య చేసిన దుండగుడిని శిక్షించాలి...



**-ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షుడు గరుగుల శ్రీనివాస్...**

**నిజాంపేట జూలై 15(మన వార్తా ప్రతినిధి నరేందర్)** కొల్చారం మండలంలో సబ్ స్టేషన్ సమీపంలో పైతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత అనిల్ ను దారుణంగా హత్య చేసిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలని మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గరుగుల శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు నిజాంపేట లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో చైతన్య కార్యకర్తగా పేరు తెచ్చుకున్న వ్యక్తిని భక్తు చేయడం దారుణమన్నారు. హత్య చేసిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అవసరం అనుకుంటే హైకోర్టు సెట్టింగ్ దిద్దుతూ విచారణ జరిపి దుండగులను కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. ఈ విషయమై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

## ఫర్టిలైజర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిఏఓ కు సన్మానం



**గజ్వేల్ జూలై 15( మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో నూతన డీఏవో స్వరూప రాణిని మంగళవారం గజ్వేల్ ఫర్టిలైజర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు గోలి సంతోష్,గజ్వేల్ పట్టణ ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు కర్రోళ్ల సత్యం, రజనీకాంత్, రాజిరెడ్డి జార్జిరెడ్డి సుధాకర్ రెడ్డి శేఖర్ భద్రయ్య చంద్రం కృష్ణమూర్తి కనకయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రజ్ఞాపూర్ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు



**-రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించిన రేఖా గౌడ్...**

**గజ్వేల్ జూలై 15 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** అమ్మదయ ఉంటే అంతా మంచి జరుగుతుందని గౌడ సంఘం నాయకురాలు మోకు దెబ్బ గౌడజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాలగోని రేఖ గౌడ్ అన్నారు మంగళవారం సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించిన గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలగోని రేఖ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ తల్లి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని ఆషాడమాసం బోనాలు రేణుక ఎల్లమ్మ తల్లికి సమర్పించుకోవడం జరిగిందని, ప్రజ్ఞాపూర్ లో అత్యంత సుందరంగా రేణుక ఎల్లమ్మ దేవాలయం నిర్మించిన ప్రజ్ఞాపూర్ గౌడ సంఘం సభ్యులు అభినందనీయులని, నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో పూజారిని ఏర్పాటు చేసి ప్రతినిత్యం అమ్మవారికి పూజలు చేస్తూ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తున్న గౌడ సంఘం సమాజానికి అమ్మ దయ ఉంటుందని ప్రజలు రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని అమ్మవారి కృపా కటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు

## దుండిగల్ మున్సిపాలిటీ అభివృద్ధికై



**-ప్రభుత్వ కార్యదర్శి,సిఎండిఎ డా.టి.కె. శ్రీ దేవికి వినతిపత్రం అందజేత... కూన శ్రీశైలం గౌడ్...**

**దుండిగల్, జులై 15,(మన వార్త ప్రతినిధి రాజు** తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి, కమీషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (ఎంఎ యుడి డిపార్ట్మెంట్ ) డా.టి.కె. శ్రీదేవిని మర్యాదపూర్వకంగా కలిసి ఎన్నో సంవత్సరాల నుండి అభివృద్ధికి వెనుకబడి ఉన్న దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలు నాగులూరు డి.పోచంపల్లి, దుండిగల్ అలాగే లంబాడి తాండల అభివృద్ధి, డ్రైనేజీ,మౌలిక సదుపాయాలకు నిధులు కేటాయించాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం డా.టి.కె. శ్రీ దేవి సానుకూలంగా స్పందించి దుండిగల్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాము గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ దేవేందర్, మాజీ సర్పంచ్ కావలి గణేష్ తదితరులు పాల్గొన్నారు..

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి...



**-పేదలకు అండగా ఉండేపార్టీ,పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన... పార్టీ -కాంగ్రెస్ పార్టీ. చెరుకు శ్రీనివాస్ రెడ్డి...**

**చేగుంట జూలై 15 (మన వార్త ప్రతినిధి నరేందర్)** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరం లాంటిదని, ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకువచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమని పేదోడు సైతం కార్పొరేట్ వైద్యం చేయించుకోవాలనే ఉద్దేశంతో పది లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చేగుంట మండల కేంద్రంలోని అతిథి గృహంలో మండలంలోని వివిధ గ్రామాల చెందిన లబ్ధిదారులకు సుమారు మూడు లక్షల 50 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన చెక్కులను చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు, మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కోసం స్థలాన్ని ఆయన పరిశీలించారు అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు నమూనా భవనాన్ని ఆయన పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడు కార్పొరేట్ వైద్యం చేయించుకునే విధంగా ఆరోగ్య శ్రీ పథకం పది లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులను అందించడం జరిగిందని ఆయన తెలిపారు, పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని పేదోడు సైతం సంపన్నుడిగా భోజనం చేయాలనే ఉద్దేశంతో సన్న బియ్యం పథకం ద్వారా అందరికీ అందించడం జరుగుతుందని ఆయన అన్నారు, ఎన్నడు లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక దుబ్బాక నియోజకవర్గన్నీ అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు, గత పది సంవత్సరాల పాలనలో పేదోడికి ఏ ఊర్లో కూడా డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక 18 నెలల్లోనే చేగుంట మండలానికి 576 ఇల్లు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పేదల కోసం ఎల్లప్పుడూ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన అన్నారు, మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవన్ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చేగుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్ కుమార్, బిసి సెల్ మండల అధ్యక్షుడు అన్నం ఆంజనేయులు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు,జూకంటి రాజాగౌడ్, పరంజ్యోతి,మౌజామిల్,సంద్రుగు శ్రీకాంత్, మోహన్ నాయక్, బాల్ రెడ్డి, సాయి గౌడ్, మాజీ ఎంపీటీసీ బాల్నర్స్, జగన్ గౌడ్,మహిళ నాయకురాలు లక్ష్మి, జింక శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ



**-ఘనంగా జగ్గయ్యగారి శ్రీనివాస్ గౌరీ దంపతుల వివాహ వార్షికోత్సవం వేడుకలు...**

**గజ్వేల్ జూలై 15( మన వార్త ప్రతినిధి జీ మురళి )** సిద్దిపేట జిల్లా గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద మంగళవారం ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్ మాట్లాడుతూ ప్రముఖ వ్యాపారవేత్త ఆర్యవైశ్య నాయకుడు జగ్గయ్య గారి శ్రీనివాస్ గౌరీ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి సౌజన్యంతో పులిహోర పంపిణీ చేయడం జరిగిందని, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జగ్గయ్య గారి శ్రీనివాస్ గౌరీ దంపతులను శాలువాతో సత్కరించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు భద్రయ్య, గంగిశెట్టి వెంకటేశం, ఉమేష్ కాశీనాథ్, కైలాస ప్రశాంత్,శంకరయ్య, గందె సంతోష్, తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన నక్క రాములు గౌడ్



**గజ్వేల్ జూలై 15( మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో 7 వార్డులో రాకం యాదమ్మ మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ మంగళవారం మృతురాలు కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు అందజేశారు

## విద్యుత్ సమస్యలు ఉంటే సమాచారం ఇవ్వండి...



**-ఎడి ఆదాయ్య...**


**నాసింగి జూలై 15 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**
విద్యుత్ సమస్యలు ఏమున్నా అధికారులకు సమాచారం అందించాలని రామాయంపేట విద్యుత్ శాఖ ఏడీ ఆదయ్య సూచించారు. నార్సింగ్ మండల కేంద్రంలో ఆయన మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటీవల విద్యుత్ ప్రమాదాలకు ఎంతోమంది రైతులు ప్రాణాలు కోల్పోయారని ఆయన పేర్కొన్నారు. రైతుల తొందరపాటులో విద్యుత్ ప్రమాదాలకు గురవుతున్నారని, విద్యుత్ సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తారని తెలిపారు. విద్యుత్ సమస్యలు ఏమైనా ఉన్నా లైన్మెన్, ఏఈ లకు లేదా ఏడీ లకు ఫోన్ చేస్తే సమస్యను పరిష్కరిస్తామని వారు తెలిపారు, రైతులు స్వయంగా విద్యుత్ మరమ్మత్తులు నిర్వహిస్తూ ఈ మధ్యకాలంలో చాలా మంది ప్రాణాలు కోల్పోయారని రైతు ప్రాణం పోతే ఆ కుటుంబం రోడ్డున పడుతుందని దయచేసి ఎవరు కూడా సొంతంగా మరమ్మత్తులు నిర్వహించకుండా విద్యుత్ సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఈ స్వామి పాల్గొన్నారు

## నర్సరీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి.ఏఐటీయూసీ నాయకుల డిమాండ్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 15 మనవార్త ప్రతినిధి )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంసింగరేణిలో గల నర్సరీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు యాజమాన్యం తక్షణమే సర్క్యులర్ ప్రకారం కనీస వేతనాలు,సీఎంపిఎఫ్, బోనస్ అమలు చేయాలని,లేనియెడల సింగరేణి వ్యాపితంగా ఆందోళనలో చేపడుతామని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐ టియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య,ఉపాధ్యక్షులు కె డబ్ల్యూ కిష్టాఫర్ లు డిమాండ్ చేశారు.మంగళవారం నాడు కొత్తగూడెం సింగరేణి నర్సరీలో కాంట్రాక్ట్ కార్మికుల సమావేశాన్ని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ సంవత్సరం నర్సరీ కార్మికుల కు కనీస వేతనాలు అమలు, సీఎం పి ఎఫ్, బ్యాంకు ద్వారా వేతనాల చెల్లింపు, చట్టబద్ధమైన బోనస్, మెడికల్ సౌకర్యం తదితర విషయాలు ను అమలు చేయాలని ఉన్నతాధికారులు ఫిబ్రవరిలో సర్క్యులర్ ను ఇచ్చి మార్చి ఒకటో తేదీ నుండి అమలు చేయాలని ఆదేశించినప్పటికీ ఫారెస్ట్ విభాగం అధికారులు అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.దీని మూలంగా ఎన్నో సంవత్సరాల నుండి పోరాడే సాధించుకున్న హక్కులను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదని హెచ్చరించారు.సింగరేణిలో సి అండ్ ఎండి గారు హరిత హరానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నప్పటికీ ఆ రంగంలో పనిచేస్తున్న నర్సరీ కార్మికుల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సహించరానిధని అన్నారు. అరకొర వేతనాలతో కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సాంకేతిక కారణాలను పక్కనపెట్టి ఈ సంవత్సరం మార్చి నెల నుండి ఏరియర్స్ తో సహా నర్సరీ కార్మికులకు జీవో ప్రకారం కనీస వేతనాలు, చట్టబద్ధమైన బోనస్సు,సీఎంపిఎఫ్ ,బ్యాంకు ద్వారా వేతనాలు, హాస్పిటల్స్ సౌకర్యం మరియు హెచ్డి ఎఫ్ సి బ్యాంకు లలో శాలరీ ఎకౌంట్ లు ఓపెనింగ్ చేయడంను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దశలవారి ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలోసూపర్వైజర్కృష్ణకుమారి,శారద,పద్మ,దేవి. లీల,అలివేలు,సరస్వతి,రామాతదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మర్కంటి కనకయ్య



**గజ్వేల్ జూలై 15( మన వార్త ప్రతినిధి జీ మురళి )**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ – ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి ప్రజ్ఞాపూర్ 3వార్డుకు చెందిన అరునోజీ రామస్వామి మంగళవారం అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన లక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ మరియు %దీ=ా% సీనియర్ నాయకులు మర్కంటి కనకయ్య ముదిరాజ్ వారితో పాటు 3వ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీరామ్ మల్లేశం, ఆత్మ కమిటీ మాజీ అధ్యక్షులు ఎలా వెంకటేష్, బి ఆర్ ఎస్ నాయకులు ఎలా శ్రీనివాస్ బి ఆర్ ఎస్ యూత్ నాయకులు కాటు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

## బిసి ప్రజాప్రతినిధుల ఫోరమ్ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ దగ్గర జరిగిన బిసిల



**-మహా ధర్నాలో పాల్గొన్న వనమా రాఘవేందర్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 15 (మనవార్త ప్రతినిధి)**
స్థానిక సంస్థలలో 42% వెనుకబడిన తరగతుల ( బిసిపిఎఫ్) రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ, కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ప్రకటించిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూబీసీ ల హక్కుల కోసం సాగుతున్న ఈ పోరాటానికి కొత్తగూడెం నియోజకవర్గం నుంచి బలమైన మద్దతు తెలియజేస్తూ వనమా రాఘవేందర్ ఆధ్వర్యంలో బిసి నేతలు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు చురుకుగా పాల్గొన్నారు. ఈ బిసి మహా ధర్నా లో జాతీయ బిసి సంఘం భద్రాద్రి జిల్లా యువజన అధ్యక్షులు బత్తుల మధుచంద్, మాజీ ఆత్మ కమిటీ ఛైర్మెన్ బత్తుల వీరయ్య, బిసి నాయకులు ముత్యాల ప్రవీణ్, ఎండిహుస్సేన్, మధుసూదన్ రావు,జూపెల్లి దుర్గా ప్రసాద్, బండ్ల పవన్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి...



**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...**

**చేగుంట జూలై 15 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
లక్ష్యానికి అనుగుణంగాఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ చేగుంట మండలం పులిమామిడి,బోనాల, గ్రామాలలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లావ్యాప్తంగా 9,000 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 5,000 గ్రౌండింగ్ అయి వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని , మిగిలిన ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనుల త్వరితగతిన గ్రౌండింగ్ చేసేలా సంబంధిత అధికారులు సమన్వయంతోహా ప్రోత్సహించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిర్మాణపు పనులు పూర్తి చేయడంలో జిల్లానుహాముందు వరుసలో ఉంచాలని కోరారు.హా ఇందిరమ్మ ఇంటిని ఎంత త్వరగా పూర్తి చేస్తే అంతే త్వరగా బిల్లులు కూడా అందిస్తామని లబ్ధిదారులకు తెలియజేయాలన్నారు. లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను కోరారు. ఒక్కో మునిసిపల్, మండలాల వారీగా కేటాయించిన లక్ష్యం, లబ్ధిదారుల నిర్ధారణ, మంజూరీలు తెలిపిన వాటిలో ఎన్ని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి, అవి ఏ దశలో ఉన్నాయి, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ అధికారులను ఆరా తీశారు. , లక్ష్య సాధన కోసం అంకిత భావంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు.ఇళ్ల నిర్మాణాలకు నిధుల సమస్య ఎంతమాత్రం లేదని, నిర్మాణాలు చేపడుతున్న లబ్దిదారులకు ఆయా దశలను బట్టి వెంటవెంటనే వారి ఖాతాలలో నిధులు జమ చేయడం జరుగుతోందని కలెక్టర్ స్పష్టం చేశారు.హా నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు.ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో లబ్దిదారులను నేరుగా కలిసి, వారు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా ప్రోత్సహించాలని, ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను నిశిత పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ముగ్గు పోసి,ఇల్లు పునాది తీసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు.

## ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలను అందించాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్...**

**-కమలాపూర్ లోని సిహెచ్ సి, పీహెచ్సీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...**

**హనుమకొండ జులై 15(మనవార్త ప్రతినిధి):**కమలాపూర్ లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి, ఐపి, లేబరేటరీ, ఫార్మసీ, ఎక్స్ రే యూనిట్,పేషంట్లకు అందించే ఆహారం కలెక్టర్ పరిశీలించారు.ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు.ఆరోగ్య కేంద్రాలలోని ఆయా విభాగాలను సందర్శించి వాటి వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అందుకు కావలసినటువంటి ఫిలిమ్స్,రి ఏజెంట్స్ గురించి ఇండెంట్ చేయాలన్నారు. కమలాపూర్ ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ప్రసూతి సేవల వివరాలను తెలుసుకొని గర్భిణీల చెక్ అప్,స్కాన్స్ సంఖ్య పెంచాలని అలాగే మండల పరిధిలోని ఆశా కార్యకర్తలు,ఏఎన్ఎంలు సాధారణ ప్రసవాలు అక్కడే జరిగేలా ప్రోత్సహించాలన్నారు. ఆశాలు, ఏఎన్ఎం లతో ప్రత్యేకంగా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓకు సూచించారు. ఆరోగ్య కేంద్రానికి కావలసినటువంటి మందులు సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ నుండి ఏ విధంగా అందుతున్నాయి,ఎలా రికార్డులు మెయింటైన్ చేస్తున్నారు స్టాక్ రిజిస్టర్ను పరిశీలించారు. వార్డులో అడ్మిట్ అయి ఉన్నటువంటి పేషెంట్స్ ను పలకరించి వారికి సేవలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.వార్డులో ఇద్దరు డయేరియాతో అడ్మిట్ అయిన పేషెంట్స్ ఉండడంతో వారికి అందుతున్న తాగునీటిని పరిశీలించాలని ఎంపీడీవోని ఆదేశించారు.కమలాపూర్ లో ఏఏ రకముల టెస్టులు చేయడం జరుగుతున్నది అలాగే తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ కి ఏఏ పరీక్షల నిమిత్తం శాంపుల్స్ పంపిస్తున్నారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.అందుబాటులో ఉన్న శానిటేషన్ సిబ్బంది వివరాలను తెలుసుకొని ఆస్పత్రిని ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ గౌతమ్ చౌహన్,డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, సిహెచ్సి సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగరాజు,హెచ్ ఈ ఓ రవీందర్,పి హెచ్ ఎన్ లీలావతి,టిబి నోడల్ పర్సన్ ప్రభాకర్,ల్యాబ్ టెక్నీషియన్ చంద్రమౌళి నాగరాజు,ఆరోగ్య పర్యవేక్షకురాలు అమృతమ్మ, ఆరోగ్య మిత్ర రవీందర్,హెల్త్ అసిస్టెంట్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్



**-సిరిసిల్ల పట్టణంలో జూనియర్ కళాశాల మైదానంలో 10వ తరగతి పిల్లలకు... -సైకిల్ పంపిణీ చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్...**

**వేములవాడ , జూలై 15 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలో జూనియర్ కళాశాల మైదానంలో 10వ తరగతి పిల్లలకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు, ఎస్పీ మహేష్ బి గీతే, ఎమ్మెల్సీ అంజి రెడ్డిలతో కలిసి సైకిళ్ళు పంపిణీ చేశారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ, విద్యా, వైద్యం రూపంలో రాజకీయాల కతీతంగా ప్రతి ఒక్కరికి సహాయం అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు మోడీ గిఫ్ట్ పేరిట 10వ తరగతి చదివే బాల బాలికలకు ఉచితంగా సైకిల్ అందిస్తున్నామని అన్నారు. విద్యార్థులకు మొదటి ఆస్తి సైకిల్ అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను ప్రోత్సహించాలని సైకిల్స్ అందించామని అన్నారు.నాణ్యమైన సైకిల్ అందిస్తున్నామని, వీటిని వినియోగించి విద్యార్థులు సకాలంలో తరగతి గదులకు హాజరు కావాలని పేర్కొన్నారు. రాబోయే సంవత్సరాలలో కూడా 10వ తరగతి చదివే విద్యార్థులకు మోడీ గిఫ్ట్ కింద సైకిల్స్ అందిస్తామని అన్నారు. ఎల్.కే.జి నుంచి 6వ తరగతి చదివే విద్యార్థులకు మోడి కిట్స్ పేరిట బ్యాగ్, నోట్ బుక్స్, ఇతర సామాగ్రి అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, పెద్ద పెద్ద కంపెనీలు వివిధ పనులపై వచ్చినప్పుడు వారితో చర్చించి సీ.ఎస్.ఆర్. నిధుల ద్వారా ఈ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. చిన్నతనంలో గంటకు 15 పైసలు, 40 పైసలు కిరాయి తెచ్చుకొని సైకిల్ నడిపేవారిమని కేంద్రమంత్రి గుర్తు చేసుకున్నారు. సైకిల్స్ వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలని అన్నారు. చిన్నతనం నుంచి అనేక ఇబ్బందులు గురైనప్పటికీ బాబా సాహెబ్ అంబేద్కర్ బాగా చదువుకొని దేశానికి రాజ్యాంగం రచ్చించే స్థాయికి ఎదగారని అన్నారు.సిరిసిల్ల జిల్లా కలెక్టర్ నిబద్ధతతో పని చేస్తున్నారని అన్నారు. యూ.పి. రాష్ట్రానికి చెందిన కలెక్టర్, మహా రాష్ట్ర కు చెందిన ఎస్పీ క్రమశిక్షణ, పట్టుదల, ప్రణాళికతో కృషి చేయడం వల్ల గొప్ప స్థాయికి ఎదిగామని అన్నారు. విద్యార్థులు ఉదయం సమయంలో చదువుకోవాలని, మన తల్లిదండ్రుల కష్టాన్ని మనం ఎప్పుడూ గుర్తుంచుకోవాలని కేంద్ర మంత్రి తెలిపారు.విద్యార్థులు పట్టదలతో పని చేస్తుందని, 2014 కంటే ముందు విద్య కోసం 68 వేలకోట్లు కేటాయిస్తే, మోడీ ప్రభుత్వం ప్రస్తుతం 1,25,000 కోట్లు ఖర్చు చేస్తుందని, ఏకలవ్య పాఠశాలలు నవోదయ పాఠశాలలు సైనిక్ స్కూల్స్ క్రమశిక్షణకు మారుపేరుగా పని చేస్తున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని అన్నారు. రోడ్డుపై సైకిల్ నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని , ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, 20 రోజుల తర్వాత సర్వీసింగ్ చేసుకోవాలని తెలిపారు.ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ,విద్యార్థుల ఇబ్బందులు తొలగించాలనే ఉద్దేశంతో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి సైకిల్స్ పంపిణీ చేస్తున్నామని అన్నారు. చిన్నతనంలో సర్వ శిక్షా అభియాన్ లో చదువుకునే రోజుల్లో తాను పడిన ఇబ్బందులు విద్యార్ధులకు ఉండవద్దని బహుమతిగా సైకిల్స్ అందిస్తున్నామని పేర్కొన్నారు.విద్యార్థులు బాగా చదువుకోవాలని, మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎమ్మెల్సీ తెలిపారు. మోడీ గిఫ్ట్ పేరిట అందిన సైకిల్స్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, రోడ్డు పై జాగ్రత్తగా నడపాలని అన్నారు. ఎస్.ఆర్. ట్రస్ట్ తరపున విద్యార్థులకు 10వ తరగతి తర్వాత ఎటువంటి కెరియర్ ఆప్షన్స్ ఉంటాయో తెలుసుకునేందుకు వీలుగా పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి సిరిసిల్ల జిల్లాలో 4 వేల సైకిళ్ళ పంపిణీకి శ్రీకారం చుట్టారని అన్నారు. రక్త విద్యా సంవత్సరం సిరిసిల్ల జిల్లాలో 10 వేల మంది విద్యార్థులు అదనంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని, రానున్న రోజుల్లో మరింత మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు ఇన్చార్జి డిఈఓ వినోద్ కుమార్, స్థానిక నాయకులు, విద్యార్థులు, ప్రజలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి



**–వరంగల్ డీ.ఎం.అండ్.హెచ్ ఓ. డాక్టర్.సాంబశివరావు...**

**వరంగల్ జులై 15(మనవార్త ప్రతినిధి):**వరంగల్ ఎం.జీ.ఎం. హాస్పిటల్ ఆర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ పీ.పీ.యూనిట్ ను పరిశీలించిన వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్.బీ. సాంబశివరావు.ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని సిబ్బందిని కోరారు. ముఖ్యంగా పట్టణంలో పర్యటించినప్పుడు పరిసర ప్రాంతాలను పరిశీలించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవగాహన కల్పించాలని వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు.జ్వరాల పట్ల ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం.జీ.ఎం. పీ.పీ.యూనిట్ వైద్యాధికారి డాక్టర్.ఎం.యశస్విని,సూపర్వైజర్ నర్మద,రాజేష్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రభల కుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి



**–అధికారులను ఆదేశించినజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...**

**చేగుంట జూలై 15 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

చేగుంట మండలం పులిమామిడి గ్రామంలో అంగన్వాడి కేంద్రం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, గ్రామ పరిసరాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ గ్రామా లో పారిశుధ్యంవెళ్లి విరవాలని శానిటేషన్ పనులు విస్తృతంగా చేపట్టాలన్నారు.ఫ్రైడే డ్రై డే కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలన్నారు. దోమ లార్వా పెరగకుండా ఉండేందుకు నీరు నిలవ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.అనంతరం అంగన్వాడి సెంటర్, పాఠశాలను సందర్శించి ప్రశ్నలు సమాధానాలతో విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్నారెడ్డి, గృహ నిర్మాణ శాఖ అధికారులు పాల్గొన్నారు,

# నిరుపేద కుటుంబాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



**–లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య...**

**హనుమకొండ జులై 15(మనవార్త ప్రతినిధి):**నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.మంగళవారం హనుమకొండలోని కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో 7 మంది లబ్ది దారులకు 6లక్షల 20 వేల రూపాయల సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారుకు ఎంపీ డా.కడియం కావ్య అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ డా కడియం కావ్య మాట్లాడుతూ.ముఖ్యమంత్రి సహా య నిధి పథకం నిరుపేద ప్రజలకు వరం లాంటిదని అన్నారు.పేదల కోసం నిరంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని తెలిపారు.పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించటం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నదన్నారు. పార్టీలకతీతంగా సీఎంఆర్ఎఫ్ పథకం ఇవ్వడం హర్షించదగిన విషయమని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు నిధులు విడుదల చేసినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వైద్యరంగంలో... విప్లవాత్మక మార్పులు చేపట్టిన సర్కార్



**–డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ కుంట నర్సారెడ్డి...**

**గజ్వేల్ జూలై 15 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

బిఆర్ఎన్ ప్రభుత్వ హయాంలో భ్రష్టు పట్టిన వైద్యరంగ లో కాంగ్రెస్ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని, ఇందులో భాగంగానే గ్రామీణ వైద్యానికి పెద్దపీట వేస్తూ నిధులు వెచ్చిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ మాతాశిశు ప్రభుత్వ ఆసుపత్రిలో ఇందిరా మహిళాశక్తి సంబరాల్లో భాగంగా ఐకెపి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత వైద్య ఆరోగ్యశిబిరం ఏర్పాటు చేయగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతుండగా, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా పేదల వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ 10 లక్షల వరకు ఉచిత వైద్య%శీ% అందిస్తుండగా, రోగి ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ముందుగా ఎల్ఓసిలు సైతం మంజూరి చేస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా సొంతంగా డబ్బులు వెచ్చించి వైద్య సేవలు పొందిన పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం చేస్తుండగా, ఇప్పటి వరకు సిద్దిపేట జిల్లాలో రూ 900 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ అందించినట్లు చెప్పారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలో మరమ్మత్తులు, ఖాళీ పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుండగా, స్థానిక ఆసుపత్రిలో ఏ అవసరం ఉన్నా పరిష్కారానికి తన వంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. అయితే వైద్య సిబ్బంది స్థానికంగా ఉంటూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని, తద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని తెలిపారు. కాగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల కోసం మహిళలు కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోవద్దని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చక్కటి సేవలు అందుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ, ఐకెపి ఎపిఎం దుర్గాప్రసాద్, నాయకులు మునగారి రాజు, నక్క రాములు గౌడ్, సమీర్ జంగం రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, గుండు లక్ష్మణ్, గుంటుకు శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు, చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్..




**వేములవాడ , జూలై 15 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్ తెలిపారు.మంగళవారం సిసిఎల్ఏ లోకేష్ కుమార్ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై అదనపు కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు . ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారానికి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వేగంగా పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.ఫైల్ ప్రాసెస్ మొత్తం ఆన్లైన్ పద్ధతి లో ప్రొసీజర్ ప్రకారం మాత్రమే నిర్వహించాలని, త్వోరలో దరఖాస్తు పెండింగ్ ఎక్కడ ఉన్నది చెక్ చేసుకునే అవకాశం ప్రజలకు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. హై కోర్టు నుంచి వచ్చే తీర్పు మేరకు సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాల్సి ఉంటుందని, ప్రస్తుతం వాటిని మినహాయించి మిగిలిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత కల్పించాలని అన్నారు . ఈ సమావేశంలో సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారీ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ డి సెక్షన్ సూపర్డెంట్ రామచంద్రం, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.

# తాజా మాజీ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ ను కలిసిన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు



**గజ్వేల్ జూలై 15 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ తాజా మాజీ మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ ను మంగళవారం డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల సంఘ సభ్యులు మాట్లాడుతూ ఆషాడ మాసం సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఆధ్వర్యంలో వచ్చే ఆదివారం అనగా 20 - 07 - 2025 రోజున పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి బోనాలు సమర్పించే కార్యక్రమం నిర్వహించడానికి సహకరించాలని కోరడం జరిగిందని సంతోషం వ్యక్తం చేస్తూ తప్పకుండా నా వంతు సహాయం అందజేస్తానని తెలిపారని అన్నారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన అనిల్ రెడ్డి



**గజ్వేల్ జూలై 15 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

మేడ్చల్ నియోజకవర్గం తుర్కపల్లి జీనోమ్ వాలీ లోని ఐకార్ బయాలజీ సంస్థ కంపెనీ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చెట్టిపల్లి అనిల్ రెడ్డి, మాట్లాడుతూ పార్టీకోసం కష్టపడిన వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని,కాంగ్రెస్ పార్టీలో ఓపికతో ఉన్నవారికి తప్పకుండా పదవులు వస్తాయని,రానున్న స్థానికసంస్థల ఎన్నికలలో యువతకి అవకాశం కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు అని తెలిపారు

# గుడిబండలో డ్రై పోర్ట్ కోసం భూమి పరిశీలన



**దేవరకద్ర,జులై15(మన వార్త ప్రతినిధి)**

మహబూబ్ నగర్ జిల్లా అడ్డాకుల మండలం గుడిబండ వద్ద (టీఎస్ఐఐసి ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ఊఅధికారులు మరియు రెవెన్యూ అధికారులతో కలసి ప్రతిష్టాత్మకమైన డ్రై పోర్ట్ ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వ భూమిని పరిశీలించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ.. వెనుకబడ్డ దేవరకద్ర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృతనిచ్చాయంతో పని చేస్తున్నామన్నారు.అందులో భాగంగా ప్రతిష్టాత్మకమైన పరిశ్రమలను తీసుకొచ్చి,ఇక్కడి యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ఇటీవల దేవరకద్ర నియోజకవర్గ కేంద్ర సమీపంలో ప్రతిష్టాత్మకమైన బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ మరియు దాని అనుబంధ సంస్థల ఏర్పాటుకు సంబంధించి అధికారులు ప్రభుత్వ భూమి పరిశీలించి,వాటి ఏర్పాటుకు సానుకూలత వ్యక్తం చేశారని తెలిపారు.గతంలో దేవరకద్ర నియోజకవర్గం లో డ్రై పోర్ట్ ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో ప్రస్తావించానని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి శ్రీధర్ బాబు ను కోరానని,దానికి వారు సానుకూలంగా స్పందించి,డ్రై పోర్ట్ ఏర్పాటుకు భూమిని పరిశీలించడానికి టీఎస్ఐఐసి అధికారులు గుడిబండ గ్రామానికి పంపారన్నారు.నియోజకవర్గంలో 68 కిలో మీటర్లు జాతీయ రహదారి విస్తరించి ఉందని,ఈ గుడిబండ ప్రాంతం జాతీయ రహదారికి అతి సమీపంలో ఉండడం,హైదరాబాద్,కర్నూల్,రాయిచూర్ ప్రాంతాలు మూడు రాష్ట్రాలకు ఈజీ కనెక్టివిటీ ఉందని,డ్రై పోర్ట్ ఏర్పాటుకు సరిపడా ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉందని పేర్కొన్నారు.

# వసతి గృహాలలో చదివే విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించాలి....



**–వాళ్లను చూసుకునే బాధ్యత మనపై ఉంది...**

**–సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 15 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో చదివే విద్యార్థిని , విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించాలని , వాళ్ళను మంచిగా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , మైనార్టీ సంక్షేమ , సాంఘిక సంక్షేమ , మహాత్మా జ్యోతిభా పూలే , కస్తూరిభా , గిరిజన సంక్షేమవసతి గృహాల ప్రిన్సిపాల్ , స్పెషల్ ఆఫీసర్స్ , కేర్ టేకర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. హాస్టల్లో చదివే విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం హాస్టల్స్ లో చదివే విద్యార్థుల సంఖ్య బాగా పెరిగిందని , రెసిడెన్షియల్ స్కూల్ మీద బాగా నమ్మకం పెరిగిందన్నారు. చదువుకోడానికి ఎంతో నమ్మకంతో సూదూర ప్రాంతాల నుండి వస్తున్న విద్యార్థులకు హాస్టల్ పరిసర ప్రాంతాలు అలవాటు పడే వరకు విద్యార్థుల పట్ల ప్రిన్సిపల్స్ శ్రద్ధ పెట్టాలన్నారు. విద్యార్థుల యొక్క మానసిక పరిస్థితులను తెలుసుకొని , అలాంటి పిల్లలకు కౌన్సిలింగ్ ఇస్తూ వారి పై శ్రద్ధ పెట్టి వారి బాగోగులు చూసు కోవాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌర్యం కలుగకుండా పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యాబోధన చేయాలని తెలిపారు. మౌలిక వసతులు ఎప్పటికప్పుడు ఎలా ఉన్నాయో చూసుకోవాలన్నారు. చిన్న చిన్న రిపేర్ ఉంటే వెంటనే చేయించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆర్ బి ఎస్ కే టీమ్స్ హాస్టల్ ను సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ సకల సౌకర్యాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు , సంక్షేమ వసతి గృహాలలో సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. వంటశాలను ఎప్పుడు కప్పుడు పరిశుభ్రంగా ఉంచు కోవాలన్నారు. వంట చేసేటప్పుడు వంట మీద ఫోకస్ పెట్టి నాణ్యమైన సరుకులు మాత్రమే ఉప యోగించాలన్నారు. విద్యార్థుల వసతి గదులు , పడకలు , మూత్ర శాలలు , శౌచాలయాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తుండాలన్నారు. నూతన మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులు పౌష్టికాహారం అందించాలని , వంట చేసే సమయంలో తాజా కూరగాయలు , నాణ్యమైన నిత్యావసర సరుకులు మాత్రమే వినియోగించాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని , ప్రతి రోజు వసతి గదులు , వంటశాల , మూత్రశాలలు , పరిసరాలను శుభ్రపరచాలని , విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి ఓ లు , విద్యా రాణి స్వప్న , జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య , జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి శ్యామ్ సుందర్ , జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , జిల్లా విద్యాధికారి సత్యనారాయణ , వివిధ హాస్టల్ ప్రిన్సిపల్స్ , స్పెషల్ ఆఫీసర్స్ , కేర్ టేకర్ లు సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాతృ మరణాలు జరగకుండా గర్భిణీ స్త్రీలు చూసుకోవాలి...




**-ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి...**
**-ఆరోగ్యశాఖ వైద్యులకు సిబ్బందిని ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 15 / మన వార్త జిల్లా ప్రతినిధి**

జిల్లాలో మాతృ మరణాలు జరగకుండా గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి గర్భిణీలకు తగు సూచనలు , సలహాలు , చికిత్స అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు వైద్య ఆరోగ్యశాఖ వైద్యులను , సిబ్బందికి ఆదేశించారు. మంగళవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాతృ మరణాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో అయన పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాతృ మరణాలు సంభవించకుండా గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.గర్భిణీ స్త్రీల ( జనన పూర్వ సంరక్షణ సేవలు) మెరుగు పరచాలని , గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పై ఏఎన్ఎంలు , ఆశా వర్కర్లు ఫాలో అప్ చేయాలన్నారు. హై రిస్క్ గర్భిణీ స్త్రీలను గుర్తించి వారి వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లాలో జరిగిన మాతృ మరణాలలో 52 మాతృ మరణాలపై సమీక్ష జరిపారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు , సిబ్బంది గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని , సరైన సమయంలో చికిత్సలు అందించి ఇకముందు మాతృమరణాలు జరగకుండా చూడాలని ఆదేశించారు. గర్భిణీ స్త్రీలకు సకాలంలో వ్యాక్సినేషన్ కూడా నిర్వహించాలని కోరారు.ఏఎన్ఎం , ఆశా గృహ సందర్శన చేసి గర్భిణీ స్త్రీల నమోదు సకాలంలో చేసి వారికి వ్యాక్సినేషన్ , మాత్రలు , చికిత్సలు అందించాలని ఆదేశించారు. హై రిస్క్ కేసులను సకాలంలో గుర్తించి గర్భిణి సమయంలో , కాన్పు సమయంలో ఇబ్బంది కలగకుండా తల్లి బిడ్డ క్షేమంగా ఉండేటట్టు వైద్య సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. అవసరమైతే కాన్పు కోసం రిఫరల్ ఆసుపత్రికి పంపాలని సూచించారు. యూపీహెచ్ సి లో గల సిబ్బంది మెడికల్ ఆఫీసర్లు , సూపర్వైజర్లు , ఏఎన్ఎం , ఆశా వర్కర్లు గర్భవతుల ఆరోగ్య స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకొని తగు సూచనలు , సలహాలు , చికిత్స అందించాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగేలా గర్భిణీ స్త్రీలపై ప్రేమ , ఆప్యాయతతో మాట్లాడాలన్నారు. సాధ్యమైనంతవరకు నార్మల్ డెలివరీ అయ్యేలా చూడాలన్నారు. హై రిస్క్ కేసులను సకాలంలో గుర్తించి సరైన సమయంలో చికిత్స అందించి తల్లి బిడ్డ క్షేమంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలి అన్నారు. జిల్లాలో అమ్మకు భరోసా కింద గర్భవతులైన వారికి న్యూట్రిషన్ కిట్స్ అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు.స్త్రీ , వైద్య నిపుణులు కవిత , నిర్మల , గర్భవతులకు అందిస్తున్న ప్రసవానికి ముందు , ప్రసవానంతర సేవల గురించి సూపర్వైజర్లకు , ఏఎన్ఎం , ఆశ వర్కర్లకు , వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. మనోహర్ , స్త్రీ వైద్య నిపుణులు (గైనకాలజిస్టులు) డాక్టర్ నిర్మల , డాక్టర్ కవిత , పిల్లల వైద్య నిపుణులు డా. కరణ్ రెడ్డి , డా. మోహన్ , మత్తు వైద్య నిపుణులు డాక్టర్ రెహమాన్ , డిప్యూటీ వైద్య శాఖ అధికారి యశోద , డా. శిల్పిని , జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రామకృష్ణ రావు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సు దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి....



**-వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వెల్లడించిన సిసిఎల్ఏ కమీషనర్ లోకేష్ కుమార్...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 15 / మన వార్త జిల్లా ప్రతినిధి**

రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను అతి త్వరగా పరిష్కరించాలని సిసిఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్ అన్నారు.మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్ ( రెవెన్యూ ) లతో సిసిఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్ రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పురోగతి పైన సమీక్షించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులకు సంబందించిన క్షేత్ర స్థాయి విచారణ త్వరగా పూర్తి చేయాలన్నారు. కావలిసిన సిబ్బందిని నియమించుకొని యుద్ధ ప్రాతిపదికన దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. సాధ్యమైనంత వరకు అన్ని దరఖాస్తులను పరిష్కారం అయ్యే విధంగా చూడాలన్నారు. అలాగే దరఖాస్తుదారులకు సరైన సమాచారం అందించాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , సంబంధిత తదితరులు పాల్గొన్నారు.

## నేడు భువనగిరిలో ఇందిరా మహిళా శక్తి సంబురాలు...



**-నెడోక ప్రకటనలో వెల్లడించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 15 / మన వార్త జిల్లా ప్రతినిధి**

మహిళా సాధికారత సాధనే ప్రభుత్వ లక్ష్యమని , కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తుందని , మహిళా స్వయం సహాయక సంఘాలకు గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాలు , లోన్ బీమా , బాధిత కుటుంబాలకు ప్రమాద బీమా పరిహారం చెక్కులను పంపిణీ కార్యక్రమం తేది. 16.7.2025 న ఉదయం 11:00 గంటలకు భువనగిరి నియోజక వర్గం భువనగిరి పట్టణంలో గల ఏ. ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబురాలు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొంటారని , యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు , చైర్మన్లు , జిల్లా , మండల మహిళా సమాఖ్యల ప్రతినిధులు , మహిళా సంఘాల సభ్యులు పాల్గొంటారు.

## కూరగాయ పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు -ఉద్యాన శాఖ అధికారి అర్చన



**తూప్రాన్ జులై 15 (మన వార్తా ప్రతినిధి ఆంజనేయులు గౌడ్)** కూరగాయలు పండించే రైతులకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో బుధవారం తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లి రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మండల ఉద్యాన శాఖ అధికారి అర్చన తెలిపారు. ఉద్యాన శాఖ మెదక్ జిల్లా మరియు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ జీడిమెట్ల సౌజన్యంతో ఉద్యాన పంటల సాగుపై కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుండ్రెడ్డిపల్లి రైతు వేదికలో ఉదయం 10 గంటలకు రైతులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. కావున తూప్రాన్ మండలంలోని కూరగాయ పంటలు పండించే రైతులు సకాలంలో రైతు వేదికకు చేరుకోవాలని అర్చన తెలిపారు. ప్రధానంగా ఉచిత కూరగాయల నారు, రాయితీ పై డ్రిప్పు, మల్చింగ్, పందిళ్ళు , బ్రెష్ కట్టర్, పవర్ విడర్, స్ప్రేయర్స్ పై రైతులకు శిక్షణ ఇవ్వనున్నట్లు అంబటి అర్చన తెలిపారు.

## గుండ్రెడ్డిపల్లి లో వన మహోత్సవ కార్యక్రమం



**తూప్రాన్ జులై 15 (మన వార్త ప్రతినిధి ఆంజనేయులు గౌడ్)** తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లి లో అటవీశాఖ ఆధ్వర్యంలో మంగళవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమానికి జెడ్పీ సీఈవో ఎల్లయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అటవీ, రెవిన్యూ శాఖ అధికారులతో కలిసి వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత అటవీశాఖ అధికారులు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఇంచార్జ్ ఎంపీడీవో సతీష్, అటవీ సెక్షన్ అధికారి ఓం ప్రకాష్, బీట్ ఆఫీసర్ చిరంజీవి,ఏపీఓ సంతోష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేశ్వరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పూర్తి చేసుకొని గృహప్రవేశాలు చేయాలి....



**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 15 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణపు పనులు త్వరగా పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.మంగళవారం రోజు రాజాపేట మండలం బూరుగుపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయో పరిశీలించి అడిగి తెలుసుకున్నారు.కొన్ని ఇండ్లు రెండవ దశలో ఉన్నాయని , మిగిలిన పనులు వెంటనే పూర్తి చేస్తే డబ్బులు పడతాయని తెలిపారు. గోపాల్ అనే లబ్ధిదారు ఇంటి స్లాబ్ దశ పనుల పరిశీలించి త్వరగా ఇంటి పనులు మొత్తం పూర్తిచేసి గృహప్రవేశం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేసు కోవాలన్నారు. మండల పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలని సంబంధిత ఎంపిడిఓ కు తెలిపారు. హౌసింగ్ ఏ.ఈ లు ఆలస్యం చేయకుండా బేస్మెంట్ లెవెల్ , పిల్లర్ లెవెల్ , స్లాబ్ లెవల్ పూర్తి అయిన వెంటనే పోటోలు తీసి అప్లోడ్ చేయాలన్నారు. తదుపరి ప్రతి సోమవారం లబ్ధి దారుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం రాజాపేట తహసిల్దార్ కార్యాలయంలో భూభారతి , రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను , రెవెన్యూ అధికారులు ఆన్లైన్ చేసే ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును భూభారతిలో నమోదు చేయాలన్నారు. దరఖాస్తులు ఆన్లైన్ చేసేటప్పుడు జాగ్రత్తగా చేయాలన్నారు. రెవెన్యూ తరఫున ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా దరఖాస్తులు పరిష్కరించాలన్నారు. ప్రతి దరఖాస్తుకు నోటీసులు జారీ చేయాలన్నారు. తదుపరి పరిష్కారం అయినటువంటి దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు డిస్పోజ్ చేయాలన్నారు. ఆ తర్వాత రాజాపేట మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ రెసిడెన్షియల్ హాస్టల్ ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్ లో వంటశాలను పరిశీలించారు. అపరిశుభ్రంగా ఉన్న వంటశాలను రోజు శుభ్రం చేసుకోవాలన్నారు. దోమలు , ఈగలు రాకుండా వంట గది చుట్టూ వేస్టేజ్ వేయకుండా దూరంగా బయట వేయాలన్నారు. కిచెన్ , డైనింగ్ గదికి ఉన్న కిటికీలకు వెంటనే మెష్ లు ఏర్పాటు చేయాలని పంచాయతీరాజ్ ఏఈ ని ఆదేశించారు. విద్యార్థులకి పెట్టే భోజనం మెనూ ప్రకారం ఉందా లేదా అని పరిశీలించారు. విద్యార్థులకు పెట్టే భోజనం మెనూ ప్రకారం పెట్టాలన్నారు. మెనూ పాటించని వారిపై చర్యలు తప్పవన్నారు. కూరగాయలు సరిగా లేవని వెంటనే కాంట్రాక్టర్ కి చెప్పి మంచివి తీసుకువచ్చేలా చూసుకోవాలని వంట మాస్టర్ కు కమిటీ సభ్యులకి చెప్పారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ అందరూ కష్టపడి ఇష్టంతో చదువుకోవాలని చెప్పారు. ఈ విద్యా సంవత్సరంలో 10 వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన వారికి 200 మంది విద్యార్థులకి సైకిల్స్ పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటినుండి కష్టపడి చదవాలని విద్యార్థులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు పాల్గొనడం జరిగింది.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోను బాధితుడికి అప్పగింత




**నిజాంపేట జూలై 15 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
నిజాంపేటమండల పరిధిలోని నందిగామ గ్రామానికి చెందిన షేర్ల ప్రదీప్ గత సంవత్సరం తన మొబైల్ ఫోన్ ను గ్రామంలోనే మార్గమధ్యలో పోగొట్టుకున్నాడు.అతను వెంటనే నిజాంపేట పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు చేసుకోగా సీఈఐఆర్ వెబ్సైట్ ద్వారా ట్రాప్ చేసి బాధితుడు కి తన యొక్క ఫోన్ ఎస్ఐ రాజేష్ అందజేశారుఎవరైన ఫోను పోగొట్టుకున్నట్లైతే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలన్నారు.

## హైదరాబాదుకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు



**నిజాంపేట జూలై 15 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు హైదరాబాద్ ఇందిరా పార్క్ లో జరిగే బీసీ ధర్నాకు నిజాంపేట మండల కేంద్రం నుండి బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు 42% చట్టబద్ధత కల్పించిన తర్వాతనే స్థానిక ఎన్నికలకు వెళ్లాల్సిందిగా ప్రభుత్వానికి వారు డిమాండ్ చేస్తూ నేడు తలపెట్టిన ధర్నాకు విజయవంతం చేసేందుకు మా వంతు కృషిగా బయలుదేరుతున్నామన్నారు. రాజకీయాల కోసమే కాదు ఈ బీసీ పోరాటం విద్య ఉద్యోగాలలో కూడా 42 శాతం బీసీలకు అవకాశం కల్పించాలన్నారు. బీసీలపై చిత్తశుద్ధి ఉన్నట్లయితే కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే 42% చట్టబద్ధత కల్పించిన తర్వాతనే స్థానిక ఎన్నికలలోకి వెళ్లాలని లేనియెడల బీసీలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు బజార్ రంజిత్ గౌడ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్,అబ్దుల్ అజీజ్,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు దుబ్బ రాజా గౌడ్,అంజా గౌడ్, వెంకట స్వామి గౌడ్, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఆలేరు పోలీసులు ఎక్సైజ్ పోలీసులు....




**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 15 / మన వార్త జిల్లా ప్రతినిధి**
ఆలేరు రైల్వేస్టేషన్ లో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు డ్రగ్స్ , గంజాయిపై ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఆలేరు పోలీసులు , ఎక్సైజ్ పోలీసులు వేరు వేరు బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు సిఐ కొండలరావు , ఎక్సైజ్ సిఐ దీపిక లు మాట్లాడుతూ ఆలేరు రైల్వే స్టేషన్లో డ్రగ్స్ , గంజాయి పై పోలీసులు కొన్ని బృందాలుగా ఏర్పడి వరంగల్ నుండి సికింద్రాబాద్ వెళ్ళే రైళ్లు ఆలేరు రైల్వే స్టేషన్లో ఆగిన ఈస్ట్ కోస్ట్ , వరంగల్ ప్యాసింజర్ రైళ్లలో తనిఖీలు నిర్వహించామని ఈ తనిఖీల్లో ఎటువంటి డ్రగ్స్ గాని , గంజాయి గాని లభించలేదని తెలిపారు. ఈ మధ్యకాలంలో యువత డ్రగ్స్ , గంజాయిలకు బానిసలవుతున్నారని మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా యువత చదువులపై దృష్టి సారించాలని కోరారు. ఇలా ఆకస్మిక తనిఖీలు చేయడం ద్వారా రైళ్లలో డ్రగ్స్ గంజాయి సప్లై చేసేవారు భయంతో సప్లై చేయడం మానేస్తారన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానంగా కనిపిస్తే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు. ఈ తనిఖీలలో పోలీస్ ఎస్ఐ లు , సిబ్బంది , ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు



**మన వార్త శ్రీరంగాపురం ప్రతినిధి జులై 15 :** శ్రీరంగాపురం మండల కేంద్రంలోని ఎస్సి హాస్టల్ విద్యార్థులకు పీహెచ్సీ డాక్టర్ రాముడు ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు తెలుపుతూ హాస్టల్లోని 62 మంది విద్యార్థులను పరీక్షించి వివిధ సమస్యలు ఉన్న విద్యార్థులకు సరైన మందులు ఇవ్వడం జరిగిందని,అదేవిధంగా పిల్లలకు పలు ఆరోగ్య సూచనలు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ నరేష్,ఎంఎల్పిహెచ్ నవనీత,ఏఎన్ఎం శ్రీదేవి,హెల్త్ అసిస్టెంట్ లక్ష్మారెడ్డి,సహాయకుడు రాజు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి



**-లి ఈ నెల 29 న జిల్లాకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రాకా...**

**-లి కందుకూరి సోమన్న మాదిగ...**

**జిల్లా ఇన్చార్జిఎల్కతుర్తి జూలై 15 (మన వార్త ప్రతినిధి)**

ఈరోజు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, పి హెచ్ పి ఎస్ అనుబంధ సంఘాల జిల్లా సమిక్ష సమావేశం హనుమకొండ లోని డి కన్వెన్షన్ హాల్ లో ఈ కార్యక్రమంలో నిర్వహించారు దానిలో భాగంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ లు రూ 6000 కు అలాగే అన్ని రకాల పెన్షన్లు రూ.4000 పెంచాలని జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రోజు హంటర్ రోడ్ లోని " డి కన్వెన్షన్ " హాల్ లో విహెచ్పిఎస్ , ఎమ్మార్పీఎస్ , ఎమ్మెస్పి మరియు అనుబంధ సంఘాల జిల్లా సమీక్ష సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులుగద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జ్ కందుకూరి సోమన్న మాదిగ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు హామీల మీద హామీలు ఇచ్చి తీరా అధికారంలో రాగానే వాటిని నెరవేర్చకుండా మోసం చేస్తోందని అన్నారు. అధికారంలోకి వచ్చిన రోజు నుండి వికలాంగులకు రూ 6000 అలాగే మిగితా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత,గీత బీడీ కార్మికుల పెన్షన్ 4000 పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి దానిని నిలబెట్టుకోలేదని అన్నారు. ముఖ్యమంత్రి పదవి బోగం అనుభవిస్తున్నాడే తప్ప పెన్షన్ దారుల కష్టాల గురించి పట్టించుకోవడం లేదని అన్నారు. పెన్షన్ లు పెంచకపోతే లక్షలాది మంది పెన్షన్ దారులు కాంగ్రెస్ కు దూరం అవుతారని అన్నారు. పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 29 న ఉమ్మడి జిల్లా సదస్సును నిర్వహిస్తున్నామని ప్రతి గ్రామం నుండి పెన్షన్ దారులు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లా సదస్సులో ముఖ్య అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో .....ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ,ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ ,ఎల్కతుర్తి ఎమ్మార్పీఎస్ మండల కో ఇంచార్జ్,( మండల ప్రధాన కార్యదర్శి) అడ్డూరి అనిల్ మాదిగ,ఎల్కతుర్తి మండలం నుండిఎమ్మార్పీఎస్:-సూరారం గ్రామ శాఖ అధ్యక్షులు మేకల రాజకొమురయ్య మాదిగ, దామర గ్రామ శాఖ అధ్యక్షులు గంగారపు రాజు మాదిగ, జిలుగుల గ్రామ శాఖ అధ్యక్షులు ఆరెపల్లి శ్రీను మాదిగ, వి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు మారుపాక రవీందర్ మాదిగ,, అడ్డూరి నవీన్ మాదిగ, అడ్డూరి ప్రశాంత్ మాదిగ, మైస పవన్ మాదిగ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మానవహక్కుల కమిషన్ కు ఫిర్యాదు...



**శంకరపట్నం:జూలై15(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ పరిధిలోని గుడాటిపల్లి గ్రామానికి చెందిన సింగిరెడ్డి శ్రీధర్ రెడ్డి మంగళవారం మానవహక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. బాధితుడు శ్రీధర్ రెడ్డి తెలిపిన వివిరాల ప్రకారం..గుడాటిపల్లి గ్రామానికి చెందిన గుర్రం సంజీవరెడ్డి అనే వ్యక్తి కొన్ని సంవత్సరాలుగా తమని ఇబ్బంది పెడుతున్నాడని పేర్కొన్నాడు. అతని నుండి విక్రయించిన భూమిలో గ్రామపంచాయతీ మరియు రిజిస్ట్రేషన్ కార్యాలయం నుండి అన్ని అనుమతులు తీసుకొని రూ. 15 లక్షలు వెచ్చించి స్లాబ్ లెవెల్ వరకు గొడవలు నిర్మించామని, కక్షపూరితంగా కావాలని ఇంటి నిర్మాణం నిలిపివేశాడని తెలిపాడు. సర్వేనెంబర్ 298బీ/1 మాసొంత భూమిలో ఇల్లు నిర్మించుకున్నామని అయినా కూడా ఇంకా మాపై పగ పెంచుకొని బావిని పూడ్చివేశాడని పేర్కొన్నారు. రకరకాలుగా మాపై పోలీస్ స్టేషన్లలో కేసులు పెడుతూ కోర్టుల చుట్టూ తింపుతున్నాడని వీటన్నింటిపై పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయి విచారణ జరిపి శాఖపరపైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నాడు.

## గంజాయి అమ్మే వ్యక్తిని పట్టుకున్న కొడిమ్యాల పోలీసులు




**కొడిమ్యాల:జులై 15 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**

గంజాయి అమ్ముతున్నాడన్న తగు సమాచారం మేరకు మధ్యాహ్న సమయంలో అప్పారావుపేట గ్రామ సమీపంలో గంజాయి కలిగి ఉన్న మొట్టే రమేష్ పూడూరు గ్రామం అనునతుడిని కొడిమ్యాల ఎస్ఐ గారు తన యొక్క సిబ్బందితో కలిసి పట్టుకొని విచారించి అతని వద్ద నుండి 125 గ్రాముల నిషేధిత గంజాయి పట్టుకోవడం జరిగింది అతను ఇట్టి గంజాయిని నాగపూర్ పట్టణం లో ఒక గుర్తు తెలియని వ్యక్తి వద్ద నుండి కొనుగోలు చేయడం జరిగింది అని విచారించగా తెలిపినాడు. ఇట్టి విషయంపై కొడిమ్యాల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగినది.

## కమలాపూర్ మండల కేంద్రంలో రేషన్ కార్డులు పంపిణీ చేసిన సందర్భంగా



**-రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు మంత్రులకు పాలాభిషేకం చేసిన హుజురాబాద్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్...**

**కమలాపూర్ జులై 15(మన వార్త ప్రతినిధి ఏలిమి రాజు)**

ఈరోజు కమలాపూర్ మండల కేంద్రంలో హుజురాబాద్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా నాయకుడు ప్రజా బంధు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి , పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి హుజురాబాద్ అసెంబ్లీ ఇన్చార్జ్ వోడితలా ప్రణవ్ బాబు గారికి ఈరోజు కాంగ్రెస్ ప్రజా పాలన భాగంగా 5 లక్షల మందికి రేషన్ కార్డులు జారీ చేయడం జరిగింది దానికి గాను ఈరోజు మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ హుజురాబాద్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ ధర్మల శ్రీకాంత్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించి నినాదాలు చేయడం జరిగినది. గత ప్రభుత్వం టిఆర్ఎస్ పరిపాలనలో పది సంవత్సరాలుగా ఒకరికి కూడా రేషన్ కార్డులు ఇవ్వడం జరగలేదు కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలనలో ఈరోజు మరి ఐదు లక్షల మందికి రేషన్ కార్డులకు ఇవ్వడం ద్వారా లబ్ధిదారులు సన్న బియ్యం తీసుకునే అవకాశం మరియు కులగన ఆధారంగా 42 శాతం బీసీ రిజర్వేషన్ అవకాశాన్ని ఎంబడి తేజ, ప్రధాన కార్యదర్శి గాలిబ్ నవీన్ ,కార్యదర్శి ఎండి ఆసిఫ్ , మారేపల్లి సత్యపాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరశురాములు, యుగేందర్ , బండి కుమారస్వామి,చంద్రమౌళి, కనగంటి కుమారస్వామి, శనిగరపు రమేష్ ,మొగులయ్య, రమేష్, శోభన్, కుమార్, తిరుపతి గౌడ్ ,యువజన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్థాయి నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.

## రైలు బడి లో బోనాల పండుగ ఉత్సవాలు...



**ఇల్లంతకుంట జులై 15 (మన వార్త ప్రతినిధి):**

రైలు-బడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కందికట్కూర్ "ఎస్సీ కాలనీ" పాఠశాలలో మంగళవారం మన రాష్ట్ర పండుగ అయినా బోనాల పండుగ ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పండుగను ఆషాడ మాసంలో ప్రారంభించి శ్రావణమాసం చివరి వరకు జరుపుకుంటారు. వర్షాలు బాగా కురవాలని పాడిపంటలు బాగా అభివృద్ధి చెందాలని ప్రజలంతా అయు రారోగ్యలతో పిల్ల పాపలతో శుఖ:సంతోషాల తో బాగుండాలని ఎట్లాంటి అనారోగ్యాల బారిన పడకుండా ఉండాలని అమ్మవారిని గ్రామదేవతలను కోరుకుంటూ జరుపుకునే పండుగ ఇదని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అనువోజు రాజు అంగన్వాడీ టీచర్ లక్ష్మి మరియు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కస్తూర్బా బాలికల హాస్టల్ ను అకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**-కుక్ రేణుకను సస్పెండ్ చేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం...**

**శంకరపట్నం:జూలై15(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం కేశవపట్నం కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని మంగళవారం మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన కేజీబీవీ సందర్శించినప్పుడు విద్యార్థులు మధ్యాహ్న భోజనంకు క్యూ కట్టడంతో నేరుగా డైనింగ్ హాల్ చేరుకొని విద్యార్థులతో మాట్లాడారు.. అయితే కొంతమంది విద్యార్థినిలు మాట్లాడుతూ .. మధ్యాహ్న భోజనంలో కర్రీస్ రుచిగా లేవని ఎమ్మెల్యేకు వివరించారు. విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, తాసిల్దార్ సురేఖ భోజనం చేశారు. కర్రీస్ లో ఉప్పు ఎక్కువగా ఉండటంతో ఆయన వంట ఇలానే చేస్తారా అంటూ మెనూ పాటించడం లేదని వంట మనుషులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భోజనం చేసిన అనంతరం విద్యార్థినిలు రోధిస్తూ ఎమ్మెల్యేకు సమస్యలు వివరించారు. చపాతీలు చేయాలని కర్రీస్ రుచిగా లేవని,అంటే కుక్ రేణుక దూషిస్తుందని విద్యార్థినీలు ఎమ్మెల్యే ముందు కంటతడి పెట్టారు. దీనితో కేజీబీవీ కోఆర్డినేటర్ కృపరాలితో ఎమ్మెల్యే వంట తీరుపై వివరించారు. విద్యార్థినిలను కుక్ రేణుక దూషిస్తుందని వెంటనే ఆమెను సస్పెండ్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం లక్షల రూపాయల నిధులు ఖర్చు చేస్తుంటే ఎందుకు మీరు సక్రమంగా కర్రీస్ వండడం లేదని మెనూ పాటించడం లేదంటూ ఎమ్మెల్యే మండిపడ్డారు. అనంతరం తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పలు ప్రశ్నలను విద్యార్థులకు వేసి సమాధానం రాబట్టారు ఎమ్మెల్యే వెంట తహసిల్దార్ సురేఖ ఎంపీవో ప్రభాకర్ ఉన్నారు. అనంతరం కేశపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనికి చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుల నిలువలను రిజిస్టర్లను పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్,హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, జిల్లా కార్యదర్శి బండారీ తిరుపతి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొజ్జ చంద్రమౌళి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెపు అజయ్,అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎండి షారుక్,నాయకులు గొట్టే మధు,ఎగ్గని రమేష్,ఎండి హిసాముద్దీన్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మనవార్త పత్రిక కథనానికి స్పందించిన అధికారులు


మన వార్త
MANA VAARTHA
శంకుస్థాపన చేసి ఏడు నెలలు గడిచినా సిసి రోడ్డు వేయరా..
-కాకతీయ కాలనీ ఫేజ్ టు వాసుల ఆవేదన..
-ఫోన్ చేస్తే డిఈ ఫోన్ ఎత్తడు..
-ఏఈ కి ఫోన్ చేస్తే నాకేం తెలవదు అంటాడు..
-ఇది డిఈ, ఏఈ ల నిర్లక్ష్య వైఖరి..
తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జులై 12, మనవార్త.
epaper.manavaartha.net
13 Jul 2025 - Page 5

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జులై 15, మనవార్త.**

మనవార్త పత్రికలో వచ్చిన "శంకుస్థాపన చేసి ఏడు నెలలు గడిచినా సిసి రోడ్డు వేయరా. అనే కథనానికి స్పందించిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు. ఆ వెంటనే వర్క్ ఇన్స్పెక్టర్ ని కాకతీయ కాలనీ ఫేజ్ టు కి పంపించి రోడ్డు కొలిపించడం జరిగింది. డీఈ వివరణ కాకతీయ కాలనీ ఫేజ్ టు లో త్వరలో రోడ్డు పనులు ప్రారంభిస్తామని, అలాగే ఏ సమస్య అయినా పరిష్కరిస్తామని, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ డీఈ తెలిపారు.


## రామప్ప యాత్రకు ఆర్టీసీ స్పెషల్ బస్ సౌకర్యం..



**జమ్మికుంట, జులై 15( మన వార్త ప్రతినిధి):**

రామప్ప తోపాటు పలు దేవాలయాలకు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని హుజూరాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హుజూరాబాద్ పట్టణం మరియు జమ్మికుంట మండలం లోని ప్రయాణికులకు మల్లూరు ,మేడారం,రామప్ప,లక్నవరం వెళ్ళే వారికి అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ఈనెల 20న ఉదయం 06:00 గంటలకు హుజూరాబాద్ డిపో నుండి ప్రత్యేక బస్ ఏర్పాటు చేశాం అని ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి కోరారు. బస్ టికెట్ ధర పెద్దలకు రూ .800 మరియు పిల్లలకు రూ .430 అడ్వాన్స్ బుకింగ్ కొరకు డీ ఎం:9959225924×:9704833971మరియు 9866117385,9247159535,9177324963 నంబర్లలోసంప్రదించాలని హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్ర నాథ్ తెలిపారు. అలాగే ప్రయాణికులతో పాటు, విహార యాత్ర కోసం వెళ్ళే వారికి మరియు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విజ్ఞాన విహార యాత్రలకు అతి తక్కువ ధరకు స్పెషల్ బస్ ఇస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

## తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని..




**-లి మాజీ సర్పంచ్ బోయిని నమ్మయ్య...**

**జమ్మికుంట, జులై 15( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట మండలం కొరపల్లి గ్రామం మాజీ సర్పంచ్ బోయిని నమ్మయ్య మంగళవారం జమ్మికుంట ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా ఊరి కోరపల్లి మాజీ సర్పంచ్ కందికట్ల మధుసూదన్ అనే వ్యక్తి, పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి ద్వారా 889 సర్వేనెంబర్ 5 ఎకరాల 14 గుంటల భూమిని వాళ్ల భార్య కందికట్ల సంధ్యారాణి పేరుమీద రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది అని అన్నారు. రెవెన్యూ అధికారులను కూడా మభ్యపెట్టి, మధుసూదన్ దొంగ రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లుగా తెలిపారు. గత 15 సంవత్సరాలుగా మోకా మీదికి రాకుండా కొంతమంది పోలీసు వారి దగ్గరికి వెళ్లి,తప్పుడు సమాచారం ఇచ్చి, గత సంవత్సరము గొడవ పెట్టి అల్లర్లు సృష్టించే ప్రయత్నం చేశారని అన్నారు. గత కొంత కాలంగా నాపై వస్తున్న ఆరోపణలపై నేను స్పందిస్తూ సమాచార హక్కు చట్టం ద్వారా సంబంధిత అధికారులను నుండి అన్ని డాక్యుమెంట్స్ తీసుకుని సోమవారం జిల్లా కలెక్టర్ కు,కరీంనగర్ కమిషనర్ కు నాపై అనవసరంగా ఆరోపణలు చేస్తూ నన్ను ఇబ్బంది పెడుతున్న వారిపై,తప్పుడు పత్రాలు సృష్టిస్తూ అధికారులను మోసం చేస్తున్నానవారిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. ఇందుకు సంబంధించిన అన్ని ఆధారాలు సమర్పించానని నేను ఎలాంటి విచారణకు అయినా సిద్ధంగా వున్నానని అదేవిధంగా నాపై ఆరోపణలు చేస్తూ నా పరువుకు ఆటంకం కలిగిస్తున్న వారిపై పరువు నష్టం దావా వేసానని ఇందుకు సంబంధించిన నోటీసులు కూడా వారికి అందాయని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ పై పనికిమాలిన ఆరోపణలు చేస్తే ఖబడ్దార్..




**- డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలి...**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి వంజాల శ్రీనివాస్...**

**జమ్మికుంట, జులై 15( మన వార్త ప్రతినిధి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ అన్ని స్థానాల్లో పోటీకి సిద్ధంగా ఉందని. ఎన్నికల బరిలో నిలిచేందుకు సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం జమ్మికుంటలో ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో సిపిఐ పోటీ చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే మండలాల వారిగా పార్టీ అంతర్గత సమావేశాలు నిర్వహించుకుంటూ కార్యాచరణను రూపొందించుకుంటూ ముందుకు వెళ్తామని స్థానిక సంస్థలు ఎన్నికల్లో గెలిపిదేయంగా ఎన్నికల బరిలో నిలుస్తామని హుజురాబాద్ నియోజకవర్గం లో ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాలకు పోటీ చేస్తామని ఇందుకు అనుగుణంగా క్యాడర్ ను సన్నద్ధం చేస్తున్నామని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మించినటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నేటికీ అర్హులకు పంపిణీ చేయకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కోట్ల రూపాయలు వెచ్చించి డబుల్ బెడ్ రూమ్లు నిర్మించి పేదలకు పంచకపోవడంతో అవి శిథిలావస్థకు చేరుకుంటున్నాయని అదేవిధంగా అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తుందని అటుబిఆర్ఎస్ ప్రభుత్వం ఇటు కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయకపోవడం పేదల పట్ల ఆపార్టీలకు ఎంత ప్రేమ ఉందో తెలియజేస్తుందని అన్నారు. తక్షణమే జమ్మికుంట మండలంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లలో ఇండ్లను పంపిణీ చేయాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆక్రమించుకొని అర్హులైన వారందరికీ సిపిఐ ఆధ్వర్యంలో ఆక్రమిస్తామనిఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జమ్మికుంట, ఇల్లందకుంట సిపిఐ మండల కార్యదర్శిలు గజ్జి ఐలయ్య, మాదారపు రత్నాకర్ నాయకులు బొజ్జం రామ్ రెడ్డి, సారయ్య, శంకర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్య మంత్రి మంత్రుల చిత్రపటాలను పాలాభిషేకం..



**జమ్మికుంట, జులై 15( మన వార్త ప్రతినిధి):** రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ మొదలు పెట్టిన సందర్భంగా ఆనందం వ్యక్తం చేస్తూ హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు జమ్మికుంట మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి, మంత్రుల చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు చల్లూరి రాహుల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరమనేని పరుశురాం, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యం లో పేదలు సుభిక్షంగా ఉండాలనే ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందనీ, రేషన్ కార్డు పేదవారి ఆత్మగౌరవం అని అన్నారు. 10 యేళ్ళు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వాలన్న ఆలోచన మాత్రం చేయలేదనీ, మన ప్రజా ప్రభుత్వంలో సన్నబియ్యం కోసం రేషన్ షాపుల వద్ద ప్రజలు బారులు తీరుతున్నరన్నారు. కొత్తగా 5.6 లక్షల మందికి రేషన్ కార్డులు మంజూరు అయినవనీ, 26 లక్షల మంది పేర్లు కొత్తగా రేషన్ కార్డులలో నమోదు చేసి, 3.10 కోట్లమందికి సన్నబియ్యం పంపిణీ జరుగుతుందనీ తెలిపారు. రైతులు సంతోషంగా ఉంటేనే ఇందిరమ్మ ఆత్మ సంతోషంగా ఉంటుందనీ, సోనియమ్మ కల నెరవేరుతుందనీ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజాధనాన్ని దోచుకుందే తప్ప, పేదవారికి పట్టడం అన్నం పెట్టాలన్న ఆలోచన మాత్రం చేయలేదన్నారు. ప్రజలంతా ఆశీర్వాదాలతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గొప్ప మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలోబీ యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు పాతకాల రమేష్, రేవంత్, మండల ఉపాధ్యక్షులు అరుణ్, జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు రాచపల్లి సాగర్, దేవునూరి వినయ్, ఆకినపల్లి శ్యామ్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శులు వొల్లాల రవి, యేబుషి అజయ్, యూత్ నాయకులు రాచపల్లి రాజు, ఏరెడ్డి సతీష్, జావిద్, ఇటుకల గణేష్, పచ్చిమట్ల భాను, బండి పవన్, దీపక్, వెంకటేష్, అష్రఫ్, జాన్సన్, సాయి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పై పనికిమాలిన ఆరోపణలు చేస్తే ఖబడ్దార్..



**- మానకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి..**

**ఇల్లంతకుంట జులై 15 (మన వార్త ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ పై పనికిమాలిన ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు ఖబడ్దార్ అని మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల వెంకటీ హెచ్చరించారు. సోమవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో బి ఆర్ఎస్ పార్టీ బీసీ లను పట్టించుకున్న పాపాన పోలేదని, దేశంలో ఎక్కడ లేని విధంగా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుందని ఆయన అన్నారు. ప్రతి పేద వారి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ప్రభుత్వం పై ఆరోపణలు చేస్తున్న వారిపై కలెక్టర్ కు పిర్యాదు చేయడం జరిగిందని, కలెక్టర్ ప్రభుత్వ రూల్స్ ప్రకారం విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారని ఆయన అన్నారు.

## రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ..



**-రైతు యువజన నాయకుడు నీల పున్నం చందర్...**

**వీణ వంక,జులై 15 (మనవార్త)** తెలంగాణ రాష్ట్రంలో రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ ఎక్కడ జరిగిందో వివరించాలని వీణవంక మండల కేంద్రానికి చెందిన రైతు నాయకుడు నీల పున్నం చెందర్ అన్నారు. గడిచిన సంవత్సర కాలం నుంచి ఇప్పటివరకు రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటుంది కాంగ్రెస్ పార్టీ, ఇప్పటికి కూడా రుణమాఫీ కాక లబోదిబో అంటున్న రైతులు, ఎవరికి రుణమాఫీ చేశారు. మేము రైతులం కాదా మాకెందుకు రుణమాఫీ చేయలేదు. ఇప్పటివరకు మా గురించి కాంగ్రెస్ పార్టీ నాయకులు హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి వోడితల ప్రణవ్ కాంగ్రెస్ నాయకులు ఎవరు కూడా పట్టించుకున్న పాపాన పోలే కొన్ని రోజుల్లో మాకు రుణ మాఫీ కాకుంటే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని వారు పేర్కొన్నారు. రైతు కండ్లల్లో నీళ్లు చూసిన ఏ ప్రభుత్వం బాగుపడలేదు రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెప్తామని అన్నారు.


## జమ్మికుంట రజక సంఘం ఆధ్వర్యంలో మడేలేశ్వర స్వామి బోనాలు...



**-శుభాకాంక్షలు తెలిపిన బీజేవైఎం నాయకులు పసుపునుటి శివ నాగరాజు..**

**జమ్మికుంట, జులై 15(మనవార్త)**
జమ్మికుంట రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడే శ్రీ మడేలేశ్వర స్వామి బోనాల సందర్భంగా విచ్చేయుచున్న రజక సంఘం బంధు మిత్రులకు బీజేవైఎం నాయకులు పసుపునుటి శివ నాగరాజు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఉదయం 9.00 గంటలకు ప్రతి ఇంటి నుండి బోనాలు తీసుకొని అందరూ మడేలేశ్వర స్వామి గుడి దగ్గరకు రాగలరని, బోనాలు సమర్పించి పూజలో పాల్గొనవలసిందిగా కోరుకుంటున్నాం అన్నారు.

# స్పీడు పెంచిన వీరమల్లు టీమ్..
# ప్రీ రిలీజ్ వేడుకకు వేదిక ఫిక్స్..



హరి హర వీరమల్లు టీమ్ స్పీడు పెంచింది. రిలీజ్‌కు కొద్ది రోజులు మాత్రమే టైమ్ ఉండటంతో వరుస అప్‌డేట్స్ ఇస్తోంది. తాజాగా సెన్సార్ కార్యక్రమాలు కూడా పూర్తి చేసి వీరమల్లు టీమ్, ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఇంతకీ వీరమల్లు ప్రీ రిలీజ్ ఎక్కడ జరగబోతోంది. హరి హర వీరమల్లు రిలీజ్‌కు మరో పది రోజులు మాత్రమే సమయం ఉంది. అందుకే ప్రమోషన్ స్పీడు పెంచింది మూవీ టీమ్. హరి హర వీరమల్లు రిలీజ్‌కు మరో పది రోజులు మాత్రమే సమయం ఉంది. అందుకేప్రమోషన్ స్పీడు పెంచింది మూవీ టీమ్. ఆల్రెడీ ప్రీ రిలీజ్ బిజినెస్ బజ్ పీక్స్‌లో ఉంది. దీనికి తోడు వరుస అప్‌డేట్స్ ఫ్యాన్స్‌లో మరింత జోష్ పెంచుతున్నాయి. తాజాగా వీరమల్లు క్రేజ్‌ను మరింత పెంచే న్యూస్ రివీల్ అయ్యింది. సోమవారం సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది హరి హర వీరమల్లు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ కు యూ బై ఏ సర్టిఫికేట్ జారీ చేసింది సెన్సార్ బోర్డ్. అవుట్‌పుట్ విషయంలో సెన్సార్ రిపోర్ట్ సూపర్బ్‌గా ఉందన్న టాక్ వినిపిస్తోంది. మరో వైపు ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ఏర్పాట్లు చేస్తోంది మూవీ టీమ్. వైజాగ్ సముద్ర తీరంలో భారీ జనసందోహం మధ్య జూలై 20న ఈవెంట్ జరగనుంది. ఈ కార్యక్రమానికి సినీ రాజకీయ ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరు కాబోతున్నారు. సౌత్‌లో హరి హర వీరమల్లు బజ్ సూపర్బ్ అనిపించేలా ఉన్నా... ఉత్తరాదిలో మాత్రం అంత సందడి కనిపించట్లేదు. అందుకే మేకర్స్ నార్త్ ప్రమోషన్స్ మీద ఇంకాస్త కాన్సన్‌ట్రేట్ చేస్తే బాగుటుంది అంటున్నారు అభిమానులు. మరి ఈ పది రోజులు యూనిట్ ఏం ప్లాన్ చేస్తుందో చూడాలి.